# Virtual meeting between Minister of State for External Affairs and Vice Minister of Foreign Affairs of Indonesia

June 10, 2021

# విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, ఇండోనేషియా విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి మధ్య వర్చువల్ సమావేశం

జూన్ 10, 2021

విదేశీ వ్యవహారాలు (ఎంఓఎస్), పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి  శ్రీ వి. మురళీధరన్ 2021 జూన్ 10న ఇండోనేషియా విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి గౌరవనీయ మహేంద్ర సిరెగర్‌తో వర్చువల్‌గా సమావేశమయ్యారు. కోవిడ్19 మహమ్మారితో పోరాటంలో తోడ్పడేలా ఉపశమన సాధనాలను భారత్‌కు పంపించినందుకు ఇండోనేషియా ప్రభుత్వానికి ఎంఓఎస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సమావేశం సందర్భంగా విస్తృతమైన అంశాల్లో భారత్-ఇండోనేషియా ద్వైపాక్షిక సంబంధాలను ఇరువురు నేతలు సమీక్షించారు. ప్రాంతీయ అంశాల్లోనూ, బహుళపక్ష వేదికల్లోనూ పరస్పరం సహకారం అందించుకోవడంపై చర్చించారు. భారత్-ఇండోనేషియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నామని ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు.

**న్యూఢిల్లీ**

**జూన్ 10, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.